## క్లుప్తంగా

### స్థానిక ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి



సంతకాలు సేకరిస్తున్న జాతీయ వికలాంగుల హక్కుల వేదిక నాయకులు

**భువనగిరి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జాతీయ వికలాంగుల హక్కుల జిల్లా వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్షుడు సురుపంగ ప్రకాష్ మాట్లాడారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు దివ్యాంగులకు నామినేటె పదవులు ఇచ్చేందుకు చట్టం చేసి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లేపల్లి స్వామి, మండల అధ్యక్షుడు మురళీనాయక్, శ్రీహరి, నరేష్, మధు, అబ్బాస్ పాల్గొన్నారు.

### పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలి



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న జెల్లెల పెంటయ్య

**రామన్నపేట :** ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య కోరారు. మంగళవారం రామన్నపేటలో ఉపాధిహామీ పని ప్రదేశంను సందర్శించి కూలీలతో మాట్లాడారు. రోజుకు రూ. 500 వేతనం చెల్లించాలన్నారు. ఏడాదికి 200 రోజుల పనిదినాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట బొడ్డుపల్లి వెంకటేశం, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, మునుకుంట్ల లెనిన్, ఎర్ర రవిందర్, శానగొండ వెంకటేశ్వర్లు, వేములు మల్లేష్, పబ్బు స్వామి, శానగొండ రాము, పల్లె సత్యం, కూనూరు శేఖర్ పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**మోత్కూరు :** తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన రాష్ట్ర స్థాయి త్రో బాల్ సబ్ జూనియర్స్ పోటీల్లో మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో పి.ప్రియాంక, పి.మేరీవర్షిత, జి.వర్షిని, బాలుర విభాగంలో కె.హర్షవర్ధన్, ఒ.శివస్వామి ఎంపికయ్యా రు. ఎంపికైన క్రీడాకారులను సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ తానయ్య అభినందించారు. 28, 29, 30 తేదీల్లో ఛతీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పో టీలలో పాల్గొంటారని పీడీ ఎం.యాదయ్య తెలిపారు. వీరి ఎంపిక పట్ల పీఈటీ చాంద్‌పాషా, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

### కో ఆర్డినేటర్‌గా పోత్నక్ ప్రమోద్‌కుమార్

**భువనగిరిటౌన్ :** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్‌గా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను నియమిస్తూ మంగళవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్ర నారాయణ కూతురు ఎలగందుల రమాదేవి ఇటీవల మృతి చె ందింది. మృతురాలి స్నేహితులు మంగళవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.15వేలు అందజేశారు.

**రామన్నపేట :** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చెందిన చిప్పలపల్లి ముత్తయ్య ఇటీవల మృతి చెందాడు. కాంగ్రెస్ మండల నాయకుడు కందిమల్ల గోపాల్‌రెడ్డి మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల నవీన్, ఆలకుంట్ల రాజు, అవుల పర్వతాలు, నోముల చిరంజీవి, సుర్వి బాలరాజు, ఓర్సు తిరుమలయ్య, సుర్వి అశోక్, శివ, వంశీ, పరశురాములు, కిష్టయ్య పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీకి అవస్థలు

- లోతుకుంట వద్ద గల శ్మశానవాటికలో కనీస వసతులు కరువు
- అంత్యక్రియలు నిర్వహించేందుకు తప్పని ఇబ్బందులు



లోతుకుంట వద్ద గల శ్మశానవాటికలో అసంపూర్తిగా ఉన్న స్నానపు గదులు



నిరుపయోగంగా ఉన్న మినీట్యాంకు

**రామన్నపేట :** మండల కేంద్రంలోని లోతుకుంట వద్ద గల శ్మశానవాటిక సమస్యలకు నిలయంగా మా రింది. ఈ శ్మశానవాటికలో అంతక్రియలు నిర్వహించేందుకు మృతుడి కుంటుబసభ్యులు, బంధువులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల కేంద్రంలో అమ్మనబోలు రోడ్డు వెంట ఉన్న పాత శ్మశానవాటికలో రెండు ఓపెన్ ఫ్లాట్‌ప్లామ్‌లు, స్నానపు గదులున్నాయి. గత ప్రభుత్వం జనంపల్లి రోడ్డు వెంట వైకుంఠధామాన్ని నిర్మించింది. ఈ రెండు శ్మశానవాటికలను కొన్ని సామాజిక వర్గాల వారు మాత్రమే వినియోగించుకుంటున్నాయి. ఎక్కువ మంది మండల కేంద్రంలో భువనగిరి వెళ్లే రోడ్డు వెంట గల లోతుకుంట వద్ద ఉన్న శ్మశానవాటికనే వినియోగిస్తున్నారు. ఇందులో పద్మశాలీలు, కుర్మలు, ముదిరాజ్‌లు, కుమ్మరులు, గౌడ కులస్తులలో ఎవరైనా చనిపోతే ఇక్కడే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ శ్మశానవాటికలో నీటి సౌకర్యం, స్నానపు గదులు, బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు లేవు. గతంలో ఇక్కడ నిర్మించ తలపెట్టిన స్నానపు గదులు అసంపూర్తిగానే ఉన్నాయి. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మినీట్యాంకు సైతం నిరుపయోగంగా ఉండడంతో స్నానాల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించు కోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో అన్ని వసతులతో మరో వైకుంఠధామాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## లక్ష్యం చేరని మిషన్ భగీరథ పథకం

- చౌటుప్పల్‌లో నీటి సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా రూ.50వేల కోట్ల అప్పు చేసి ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం లక్ష్యం ఏమాత్రం నెరవేరలేదన్నారు. రాష్ట్రానికే మణిహారమని ప్రకటించి పైలాన్‌ను నిర్మించిన చౌటుప్పల్ పట్టణంలోనే ఇప్పుడు నీరు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుతున్నాయన్నారు. చౌటుప్పల్‌లోని చాలా కాలనీల్లో అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అక్కడి నీటి కరువు విషయాన్ని ఇప్పటికే అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లానని గుర్తుచేశారు. చౌటుప్పల్‌లో ప్రస్తుతం లక్ష జనాభా నివాసం ఉంటుందని, ఈ లెక్కల ప్రకారం నీటి కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సాగునీటితోపాటు తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, పంటలు ఎండిపోతున్నాయన్నారు. తాగునీటికైనా జనం అల్లాడకుండా చర్య తీసుకోవాలని కోరారు.

## మహిళలకు సన్మానం

**గుండాల :** మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో నీడ్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహి ళా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమం లో ఎస్‌జీఓ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం, మోత్కూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవిత, డాక్టర్ మధు, మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి, డాక్టర్ మధు, డాక్టర్ కృష్ణ, సఖి సెంటర్ పీఏ లావణ్య, యాకుపాషా, ఎస్‌ఓ విజయలక్ష్మి, గంగా భవాని, శ్యామల, కొర్న నరేష్, దశరథ గుప్తా, కునగల్ల గణేష్, మైసయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం

- డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి



మాట్లాడుతున్న అండెం సంజీవరెడ్డి

**గుండాల :** బీఆర్‌ఎస్ హయాంలో గుండల మండలంలో జరిగిన అభివృద్ధి శూన్యమని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యేగా పదేళ్ల అధికారంలో ఉన్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గుండాల రైతులకు, ప్రజలకు ఏమీ చేయకుండా ఇప్పుడు దేవాదుల కాల్వ ద్వారా సాగు నీరు ఇవ్వాలని పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయాల కోసమే ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నవాబుపేట రిజర్వాయర్‌ను నిర్మించి దేవాదుల సాగు నీటి కోసం కాల్వలు తవ్వించిందన్నారు. నవాబుపేట రిజర్వాయర్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నవాబుపేట రిజర్వాయర్ పెండింగ్‌లో ఉన్న పనులకు రూ.229 కోట్లు కేటాయించిందన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ద్యాప కృష్ణారెడ్డి, ఎ.రాంరెడ్డి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, రాజరత్నం, వెంకటేశ్వర్లు, నాయకులు నారాయణ, యాదగిరి, స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**భువనగిరిటౌన్ :** అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్, పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దర్గాయి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, మచ్చ నర్సింహ, డాకూరి ప్రకాష్, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక నాయకులు పోతరబోయిన నర్సయ్య, అంబటి విజయ్, మందుల సురేష్, లాదినేని సోమేశ్వర్, కొత్తగట్టు సతీష్, పల్లపు సమ్మయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడంపై మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బిల్లు అమల్లోకి వస్తే బీసీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**రామన్నపేట :** అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, బట్టి సంతోష్‌కుమార్, పున్న అమరేందర్, ఎండీ జమీరొద్దీన్, జినుకల ప్రభాకర్, పూస బాలనర్సింహ, గోదాసు పృథ్వీరాజ్, గుత్తా నర్సిరెడ్డి, అయ్యాడపు నర్సిరెడ్డి, ఎండీ అక్రం, గురుకు శివ, దిండిగాల సత్తయ్య, బండ లింగారెడ్డి, శివ, రాహుల్, సాయి, అజార్, జలందర్, పవన్, నవీన్, మత్స్యగిరి శాంతికుమార్ పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం



భూదాన్‌పోచంపల్లి : రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

**భూదాన్‌పోచంపల్లి :** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నిర్వహించిన రథోత్సవంతో ముగిశాయి. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాల మధ్య పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం హవనం, పూర్ణాహుతి, ధ్వజపట ఉద్వాసన, పండిత సత్కారం, ఆశీర్వచన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, బాలచంద్రంగౌడ్, దేవాలయకమిటీ చైర్మన్ గుండ్ల రమేశ్, ధర్మకర్తలు దేవిగారి ధనుంజయ్య, మోడెపు అశోక్‌గౌడ్, ఎం. రాముకుమార్, గోదాసు శ్రీనివాస్, మన్నె దానయ్య, పోతగల్ల రవి, దోరగండ్ల ప్రభాకర్, కొండమడుగు ప్రభాకర్, సుగుణమ్మ మల్లయ్య, ఇడమోని ధనలక్ష్మి పాండు, ఉడుగు శ్రీకాంత్, కొండమడుగు రాజు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

**చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**రామన్నపేట :** మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మెన్ లవనం ఉపేందర్ సుధాకర్, నర్సింహాచారి, మధు, రమేష్ పాల్గొన్నారు.

## ఒకే దేశం- ఒకే ఎన్నికతో దేశానికి మేలు





సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణసాగర్

**భువనగిరి :** ఒకే దేశం- ఒకే ఎన్నికతో దేశానికి మేలు జరుగుతుందని వన్ నేషన్ - వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కృష్ణసాగర్ అన్నారు. మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో భారత దేశంలో ఏక కాలిక ఎన్నికల సంస్కరణల అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నికతో ఎన్నికల ఖర్చు తగ్గడంతో పాటు సంక్షేమ పథకాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు అందుతాయన్నారు. ఈ విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, కో కన్వీనర్ తిరుమల్‌రెడ్డి,సాయి కిరణ్, నాయకులు పాశం భాస్కర్, గూడూరునారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, సీఎన్‌రెడ్డి, దాసరి మల్లేశం, కర్నాటి ధనుంజయ్య, ఎలె చంద్రశేఖర్, మాయ దశరథ, చందుపట్ల వెంకటేశ్వరరావు, పట్నం శ్రీనివాస్, నీలం రమేష్,కోళ్ల బిక్షపతి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, వైజయంతి,రాజేందర్, సురేష్‌రెడ్డి, మాదురి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సాయం కోసం ఎదురుచూపు

**రాజాపేట :** ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన ఉల్లోజు వెంకటేశ్, కల్పనలకు ముగ్గురు కుమార్తెలు. వీరి పెద్ద కుమార్తె భావన గత కొంత కాలంగా రాజాపేట మండలం నర్సాపురంలో అమ్మమ్మ పోన్నోజు రాణి ఇంట్లో ఉంటూ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. సోమవారం రాయిగిరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భావన తల్లి కల్పన మృతి చెందగా భావన తలకు దెబ్బతగిలి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. మెరుగైన చికిత్సకోసం గాంధీ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నారు. భావన వైద్య ఖర్చుల కోసం దాతలు సాయం చేసి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి



భువనగిరి : ఎండిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

**భువనగిరి :** మండలంలోని రామకృష్ణపురం, పెంచికల్‌పహాడ్ గ్రామాల్లో మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ ఎండిన వరి పంటలకు ఎకరానికి రూ. 30వేల నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం గచ్చుబావి నుంచి సాయిరెడ్డికుంట, సంగరేణి కుంటలను నింపాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటి సభ్యులు ఎల్లయ్య, రైతులు రామోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవ్వారు రామేశ్వరి, గోశిక కరుణాకర్, ఎండి.పాష, బండారు నర్సింహ్మ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, స్వామి, రేష్మ, రాజు, మల్లేషం, జాని తదితరులు పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మండలంలోని రాయికుంటపల్లి, బెజ్జంకి బావి గ్రామాల్లో మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వడ్డె బోయిన మహేందర్, చెరుకు అనిల్, బండెల పోషయ్య, వంగపల్లి సాయిలు, బొట్ల మల్లయ్య, హోలీ, సిద్దులు, కళమ్మ, అంజయ్య పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండలంలోని సిరిపురం గ్రామంలో మంగళవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, బడుగు రమేష్, దోమలపల్లి నర్సింహ, మోటె స్వామి, ఎండీ అక్బర్, సిలువేరు మురళీ, బొడ్డు యాదమ్మ, పారిజాత, బాలమ్మ, ధనమ్మ, ఫాతిమా పాల్గొన్నారు.

### సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

**భూదాన్‌పోచంపల్లి :** సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇంటి పన్ను, ఆస్తిపన్ను, నీటి పన్ను, షాపుల వ్యాపార లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవడానికి కేవలం 12 రోజులు మాత్రమే గడువుందన్నారు. గడువు లోపు పన్నులు చెల్లించాలని కోరారు. పట్టణ ప్రజలు సంబంధిత వార్డు ఆఫీసర్‌కు లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో పన్ను చెల్లించి తప్పక రశీదు తీసుకోవాలన్నారు.

### అర్హులైన నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

**బీబీనగర్:** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయరావుపేట గ్రామంలోని సర్వే నంబర్ 178లోని ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999లో సర్వే 178లోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. ఆ స్థలాల్లో పేదలు వేసుకున్న గుడిసెలు తొలగించి గతంలోడబుల్ బెడ్ రూం ఇళ్లకు కేటాయించారన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని అదే భూమిలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం జరిగేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గాడి శ్రీనివాస్, ఎల్లయ్య, రాంచంద్రారెడ్డి, లక్ష్మయ్య, వినోద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత



వలిగొండ : దాతలు అందజేసిన పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు



భువనగిరి : విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న మహేష్

**బీబీనగర్:** మండలంలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి మంగళవారం జామెట్రీ బాక్స్‌లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, చైర్మన్ నవ్య, రాజమల్లేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండలంలోని ఆరూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 2007- 08 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోల్ల కృష్ణ,వేముల అనిల్ కుమార్,బత్తిని సతీష్,చాడ స్వామి, రచ్చ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** మండలంలోని బస్వాపురం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీఆర్‌ఎస్ పార్టీ కూనూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ జమెంట్రీ బాక్స్‌లు, పెన్ను లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి



బొమ్మలరామారం : వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



గుండాల : సరస్వతీ దేవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

**గుండాల :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, రామకృష్ణ, రవి, భాగ్యలక్ష్మి, ఉపేందర్ రావు, కృష్ణయ్య, ఝాన్సీరాణి, నిజామ్, రాణి, శిరీష, కృష్ణవేణి, గంగాభవాని, కవిత పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలజ్యోతి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం శ్రీకాంత్, స్వరూప రాణి, సిద్దులు, రాజు, ముఖీద్, రవీశ్వర్, సుజాత, శోభ, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, భవాని పాల్గొన్నారు.

### ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**బొమ్మలరామారం :** మండలంలోని ఖాజీపేట గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భాసారం బాబు, పల్లెపాటి రాములు, కిశోర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, నర్సింహ, గుండ్ల నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**మోత్కూరు :**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేయాలని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. యాసంగి సీజన్ సాగునీరందక సగానికి పైగా పొలాలు ఎండిపోయాయన్నారు. సాగునీరందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ.25వేల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయకపోతే రైతులు నష్టపోతా రన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ రాజేశం



యాదగిరిగుట్ట : పీహెచ్‌సీలో మెడిసిన్ స్టాక్‌ను పరిశీలిస్తున్న టీబీ జాయింట్ డైరెక్టర్ రాజేశం

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డీఎంహెచ్‌ఓ డాక్టర్ మనోహర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో టీబీ రోగులకు ఎలాంటి వైద్యం అందుతుంది, ల్యాబ్ గురించి వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఈ ఔషధి చైన్ సిస్టమ్, మెడిసిన్ స్టాక్ వివరాలు పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యశోద, డాక్టర్ శిల్పిని, నల్లగొండ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవి, ఫార్మసీ ఉన్నతాధికారి వీరారెడ్డి, రాష్ట్ర టీబీ హెచ్‌ఈఓ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ సీడీఎస్ శ్రీనివాస్, డాక్టర్ విలయం కేరీ, డాక్టర్ పావని, డాక్టర్ నీలిమ పలువురు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

**వంగపల్లిలో పల్లె దవాఖాన సందర్శన**

**యాదగిరిగుట్ట రూరల్:** గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పలువురు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### కుక్కల దాడిలో 14గొర్రెలు మృతి

**వలిగొండ :** కుక్కల దాడిలో 14గొర్రెలు మృతిచెందాయి. ఈ ఘటన ఎమండలంలోని టేకుల సోమవారం గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన చెందిన పాక రాంచందర్‌కు గొర్రెల మందపై సోమవారం అర్ధరాత్రి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో 14గొర్రెలు మృతిచెందాయి. సుమారు లక్ష 50వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపాడు. బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు దయాల నరసింహ, మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి కోరారు.